క్లుప్తంగా

దేశ భాషలందు తెలుగు లెస్స..

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



కొణిజర్ల: గిడుగు రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మధిర/కొణిజర్ల: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, తనికెళ్లలోని గిరిజన మహిళా గురుకుల కళాశాలలో గురువారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు విభాగ అధిపతి డాక్టర్ ఎస్.ఇందిర, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రీవాణి మాట్లాడారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మాతృభూమిని, మాతృమూర్తిని, మాతృభాషని మరువవద్దన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారు. అనంతరం గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి, అర్థశాస్త్ర విభాగాధిపతి అరుణ, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ సుజాత, షేక్ అప్రోజ్, శ్రీనివాసరావు, అనంత కుమారి, మాధురి, వెంకటలక్ష్మి, నాగరాణి, కొణిజర్లలో.. వైస్ ప్రిన్సిపాల్ నవ్య, సీజీసీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

బీఎల్ఓలతో సమావేశం

ముదిగొండ: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శులతో తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటరు కార్డుల తప్పుల సవరణ, మరణించిన వారి ఓటర్లను తొలగించడం, సంబంధించిన పత్రాలతో ఆన్‌లైన్ చేయించాలన్నారు. తప్పుల సవరణలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కరుణాకర్, ఆర్ఐలు, బీఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు

మధిర: మధిర తాలూకా యూనిట్‌లో గురువారం నిర్వహించిన టీఎన్జీవోస్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. మధిర ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన పలు శాఖల ఉద్యోగులకు సభ్యత్వాలు అందించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా కోకన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై టీఎన్జీవోస్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ఇరిగేషన్, తహసీల్, ఎస్‌టీఓ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పారామెడికల్ సిబ్బందికి సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అడహాక్ కమిటీ సభ్యులు జెడ్ జైపాల్, ప్రకాష్, శ్రీనివాస్, రమేష్, చంద్రశేఖర్, మురళి, నాయుడు, వెంకన్న, చొడయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి


కొణిజర్ల: ఈ నెల 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మక్క పిలుపునిచ్చారు. గురువారం కొణిజర్లలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆమె స్థానిక మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శాంతి, మాధవి, పల్లవి, భూలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైతు కుటుంబాల సర్వే



బోనకల్: ఆళ్లపాడులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ విజయభాస్కరరెడ్డి

బోనకల్: మండలంలో రైతు రుణమాఫీపై వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్న సర్వే గురువారం కొనసాగింది. ఆళ్లపాడులో రుణమాఫీ కాని రైతుల నుంచి ఏఓ విజయభాస్కరరెడ్డి దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. పెనుబల్లి: మండలంంలోని బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి గ్రామాల్లోని 93మంది రైతుల నుంచి ఏఓ ఏఈఎస్ రాజు దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేశారు.



పెనుబల్లి: బయ్యన్నగూడెంలో

పత్తి రైతుల పరేషాన్



తల్లాడలో సాగు చేసిన పత్తిపైరు, ఎర్రబారిన పత్తిచెట్టు



పత్తిలో పెరిగిన గడ్డి(కలుపు)

అధిక వర్షాలతో పైరుపై ప్రభావం

- ఎదుగుదల లోపించి ఎర్రబారిన వైనం..
- విపరీతంగా పెరిగిన కలుపు మొక్కలు
- పై మందులు కొడుతున్న రైతులు
- మండలంలో ఆరువేల ఎకరాల్లో పత్తిసాగు

తల్లాడ: మెట్ట పంటైనా పత్తిపైరుపై ఈ ఏడాది అధిక వర్షాల ప్రభావం చూపుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తి పైరుకు నష్టం వాటిల్లుతుంది. పత్తిలో నీరు నిలిచి తేమశాతం ఎక్కువగా ఉండి మొక్కలు ఎర్రబారి పోతున్నాయి. దీంతో పాటు విపరీతంగా కలుపు పెరిగి మొక్కల ఎదుగదలను అణచివేస్తున్నాయి. పెట్టుబడులు కూడా పెరుగుతున్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పత్తిసాగు చేసిన రైతులకు ఇది నిరాశను మిగిలిస్తోంది. ముఖ్యంగా నల్ల రేగడి భూముల్లో నీరు నిలిచి తేమ అధికమవ్వడంతో రైతుకు నష్టం కల్గిస్తోంది.

ఆరువేల ఎకరాల్లో పత్తిసాగు..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో తల్లాడ మండలంలో ఆరువేల ఎకరాల్లో పత్తిపైరు సాగు చేశారు. గత జూన్ నెలలో సాగు చేసిన పత్తి మొదట్లో వర్షాలు లేక అంతంత మాత్రంగా ఎదిగింది. ఆ తర్వాత జులై, ఆగస్టు నెలల్లో వర్షాలు ఊపందుకోవడంతో.. పలు గ్రామాల్లో పత్తిపైరు ఎర్రబారి పోయింది. తల్లాడ, అన్నారుగూడెం, మల్లవరం, పినపాక, బిల్లుపాడు, మిట్టపల్లి, ముద్దునూరు, కుర్నవల్లి, కలకొడిమ, బస్వాపురం, కేశ్వాపురం, రెడ్డిగూడెం, మంగాపురం, కొడవటిమెట్ట, అంబేడ్కర్ నగర్ గ్రామాల్లో పత్తిపైరు తేమశాతం అధికమై ఎర్రబడింది.

గూఢ దశలో కలుపు అధికమైంది..

ప్రస్తుతం పత్తి గూఢ దశలో ఉంది. ఈ దశలో అధిక తేమ కారణంగా కలుపు మొక్కలు బాగా పెరగడంతో పాటు చుట్టూ గడ్డి మొక్కలు పెరిగి ఎదుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో పోషకాలందించేందుకు పై మందులు యూరియా, పొటాష్ స్ప్రే చేస్తున్నారు. కలుపు నివారణకు కూలీలు దొరక్క, ఒక వేళా దొరికినా ఖర్చు ఎక్కువస్తుండటంతో పవర్ స్ప్రేయర్ల సహాయంతో గడ్డి మందును స్ప్రే చేస్తున్నారు. పత్తి మొక్కపై పడకుండా ఈ గడ్డి మందును రైతులు జాగ్రత్తలు పాటిస్తూ గత వారం రోజులుగా స్ప్రే చేస్తున్నారు. దీంతో ఈ వర్షాలు జులై, ఆగస్టు నెలలో మాదిరిగానే ఉంటే ఇంకా ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది.

పెట్టుబడి కూడా పెరుగుతుంది..

కలుపు మొక్కలు పెరగడం, పోషకాలు అందించేందుకు రైతులు కొంత అదనంగా వెచ్చించాల్సి వస్తోంది. ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.15 వేలు వరకు పెట్టుబడి పెట్టారు. మొదట ట్రాక్టర్లతో దుక్కి ఖర్చు, విత్తనాలు ఖర్చు రూ.10 వేలు, పైరు ఎదుగుదలకు పై మందులు, కలుపు నివారణకు మందులు 5 వేలు వరకు ఖర్చు చేశారు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి పైరుకు నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

నీటిని నిల్వ ఉంచొద్దు..



అధిక వర్షాలు కారణంగా పత్తి పొలాల్లో తేమ అధికమై పోషకాలు తీసుకునే అవకాశం ఉండదు. వర్షం వెలిసిన తర్వాత పైరులో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి. కాలువలు తీసి నీటిని బయటకు పంపాలి. కలుపు పెరిగితే ఎదుగుదల లోపిస్తుంది.

– ఎండి.తాజుద్దీన్, ఏఓ, తల్లాడ

కలుపు బాగా పెరిగింది..



ఈ ఏడాది వర్షాలు కారణంగా పత్తి చేలో కలుపు బాగా పెరిగింది. కలుపు నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా మళ్లీ పుట్టుకొస్తోంది. దీంతో పత్తి ఎదగనీయకుండా ఇది ఆటంకంగా మారింది. కూలీలతో అధిక ఖర్చు వస్తుండటంతో కలుపు నివారణకు గడ్డి మదు స్ప్రే చేస్తున్నాం.

– వేమిరెడ్డి నరసింహారెడ్డి, రైతు, నారాయణపురం

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



కొణిజర్ల: పెద్దగోపతిలో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



ముదిగొండ: బాణాపురం పాఠశాలలో..

కొణిజర్ల/చింతకాని/ముదిగొండ/ఎర్రుపాలెం: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కొణిజర్లలోని తనికెళ్ల, పెద్దగోపతి జెడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు.. చింతకాని, ముదిగొండలోని బాణాపురం, ఎర్రుపాలెంలోని మామునూరు పాఠశాలల్లో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు అబ్రహం, మార్క్, శర్మ, వెంకట్రామిరెడ్డి, శ్యామ్‌బాబు, పీడీలు దొండపాటి శ్రీనివాస్, షేక్.రంజాన్, పీడీ మారాబత్తుల జమలయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మారావుపేటలో 2కే రన్



రన్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఏన్కూరు: మండలంలోని తిమ్మారావుపేటలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓం ఆదిత్య గాయత్రీ పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు, యువతి, యువకులు పాల్గొన్నారు. విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, పిచ్చయ్య, షకిల్ కలిసి విద్యార్థులకు టోపీలు వితరణ చేశారు. విజేతలకు గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సత్యం, రామకృష్ణ, హరిబాబు, పీఈటీ శోభన్, సలీం, సైదా, భరత్, సాబీర్ పాల్గొన్నారు.


ఉత్సాహంగా క్రీడా పోటీలు



క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడా పోటీలు రెండు రోజులుగా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొంటూ ప్రతిభ చూపుతున్నారు. సీనియర్, జూనియర్ బాలిక కబడ్డీలో చైతన్య టెక్నో స్కూల్, జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలు, ఖోఖో పోటీలలో జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, చైతన్య టెక్నో పాఠశాలు ప్రథమ స్థానంలో నిలిచాయి. వాలీబాల్ బాలికల సీనియర్, జూనియర్ విభాలలో జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, సదాశివునిపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలు ప్రథమ స్థానంలో నిలిచాయి. బాలుర సీనియర్, జూనియర్ కబడ్డీ పోటీలో జీహెచ్ఎస్ బాలుర పాఠశాల, చైతన్య టెక్నోస్కూల్, వాలీవాల్ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ గంగారం ప్రథమస్థానంలో నిలిచాయి. ఖోఖోలో బాలుర సీనియర్, జూనియర్ విభాగాలలో వాణి గురకులం, జీహెచ్ఎస్ సత్తుపల్లి పాఠశాలలు ప్రథమస్థానం సాధించాయి. విజేతలకు హెచ్ఎం నాగేశ్వరరావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బొంతు శ్రీనివాసరావు, షాకీర్, రియాజ్, శ్రీదేవి, పద్మావతి, మాలిని, వెంకటేశ్వరరావు, రజిని, కనకమ్మ, మురళీ, ప్రభాకర్, మహర్షి, రాజేష్, జయరాజు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు స్థలాన్ని పరిరక్షించాలి



వినతిపత్రం అందజేస్తున్న మజీద్ కమిటీ బాధ్యులు

మధిర: మధిర పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ముకరం జాహి మసీదుకు చెందిన కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ మజీద్ కమిటీ అధ్యక్షుడు అస్మతుల్లా, కమిటీ సభ్యులు గురువారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మసీదు స్థలం తమ తాతలనాటిదని, వారసత్వం కింద స్థలానికి ఎల్ఆర్ఎస్ ఇవ్వాలని కొంత మంది ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ మసీదుకి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు స్థలాలు అని తెలిపే రాజపత్రాన్ని, కోర్టుల్లో నడుస్తున్న కేసు వివరాలను టౌన్ ప్లానింగ్ అధికారికి అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న సీఐ మురళి

ముదిగొండ: గణేష్ మండపాలకు ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ముదిగొండ సీఐ మురళి అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని పలుగ్రామాల యువకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కమిటీలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి సంఘర్షనలు జరిగినా.. కమిటీలే బాధ్యత వహించాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

కొణిజర్ల: రాష్ట్రస్థాయి టెన్నికాయిడ్ పోటీలకు మండలంలోని అమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల బాలుర పాఠశాల(వైరా) విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో పాఠశాలకు చెందిన జీవన్‌కుమార్, రిత్విక్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే అండర్–13 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా విజేతలను ఆర్‌సీఓ అంజలి, ప్రిన్సిపాల్ జహీదా, పీఈటీ రవి, ఏటీపీ పద్మజ, వార్డెన్ లక్ష్మీనారాయణ తదితరులు అభినందించారు.

చిన్నారి కుటుంబానికి ‘మార్పు’ చేయూత



నగదు అందిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ బాధ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన అఫ్షా సిద్దికా(5) ఇటీవల జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. చిన్నారి తల్లిదండ్రులు దినసరి కూలీలు కావడంతో కుటుంబ అవసరాల నిమిత్తం గురువారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత చిన్నారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, కుదరుపాక సుధాకర్, ఈలప్రోలు ప్రశాంత్, బత్తుల నాగార్జున, షేక్.మీరా, జానీ, అజిత, కారుమంచి మురళి తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడి వృద్ధాశ్రమానికి ఇన్వర్టర్ వితరణ

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమానికి కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కందిబండ్ల శైలజ గురువారం తన భర్త కందిబండ్ల బాలమురళీకృష్ణ జ్ఞాపకార్థం రూ.19 వేలు విలువైన ఇన్వర్టర్‌ను వృద్ధుల సౌకర్యార్థం వితరణగా అందజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇమ్మడి పుల్లారావు, లతీఫ్, కోటేశ్వరరావు, కౌసల్య, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న ట్రాక్‌మెన్ల ధర్నా

కారేపల్లి: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డోర్నకల్ సెక్షన్ ఆధ్వర్యంలో యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ ఖాజాబాబా కారేపల్లి రైల్వే జంక్షన్‌ను గురువారం సందర్శించి, ట్రాక్‌మెన్‌లతో మాట్లాడారు. కార్మికుల సమస్యలపై మజ్దూర్ యూనియన్ పోరాడుతుందని, సెప్టెంబర్ 3న జరిగే ట్రాక్‌మెన్‌ల ధర్నాలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సమస్యలను కారేపల్లి స్టేషన్ మాస్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో డోర్నకల్ సెక్షన్ మజ్దూర్ అసిస్టెంట్ సెక్రటరీ భూక్యా బాలాజీ, నాయకులు చరణ్ నాయక్, అంజయ్య, అక్షయ్‌కుమార్, అరుణ్‌కుమార్, రమేష్, సురేష్, శ్రీను, మధు పాల్గొన్నారు.

లోటు బడ్జెట్ ఉన్నా సంక్షేమానికి పెద్దపీట



కల్లూరురూరల్: చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి/తల్లాడ/కల్లూరురూరల్: ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ తెలిపారు. పెనుబల్లి, తల్లాడ, కల్లూరులోని రైతు వేదికల్లో గురువారం జరిగిన సమావేశాల్లో ఆమె సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. పెనుబల్లిలో 98 మందికి రూ.27.13 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒకరికి షాదీముబారక్ చెక్కు, తల్లాడలో 50 మందికి షాదీముబారక్, 151మందికి రూ.38.72లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు కల్లూరుకు కూడా పలువురికి చెక్కులు అందజేసి మాట్లాడారు. రైతుల సంక్షేమం దృష్ట్యా రుణమాఫీ చేయడంతో పాటు పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ తదితర సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమాల్లో తల్లాడ, కల్లూరు ఎంపీడీఓలు చంద్రమౌళి, చంద్రశేఖర్, డీటీలు వనజ, బాబ్జీప్రసాద్, మార్కెట్ చైర్మన్ నీరజతో పాటు నాయకులు ప్రభాకర్ చౌదరి, రాజబోయిన కోటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, ఈడా కమలాకర్‌రావు, అలుగోజు చిన్నస్వామి, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, రాయల రాము, శ్రీనివాసరావు, కటికి కిరణ్‌కుమార్, మారెళ్ల మల్లికార్జున్, పరిమి భరత్, కీసర మోహన్‌రెడ్డి, మోహన్‌నాయక్, శివనాయక్, తూరాబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా పట్టా చేయించుకున్నారు..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాధిత కుటుంబం

కారేపల్లి: తాతముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న దేవుడి మాన్యం భూములను కొంతమంది వ్యక్తులు ఆక్రమించి పట్టా చేసుకున్నారని బాధితులు గురువారం విలేకరుల ముందు తమగోడు వెల్లబుచ్చుకున్నారు. భూముల విషయమై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదన్నారు. కారేపల్లి అంబేడ్కర్‌నగర్ కాలనీకి చెందిన బాధితులు ఆదెర్ల వెంకటమ్మ, ఆదెర్ల లక్ష్మీనారాయణ, ఆదెర్ల పుష్ప, ఆదెర్ల వెంకటేష్, ఆదెర్ల ఉమ తమకు వారసత్వంగా వస్తున్న దేవుడి మాన్యం వ్యవసాయభూమి ఆదెర్ల వెంకయ్యకు చెందిన సర్వేనంబర్ 329లో 4.14 ఎకరాలు ఉండన్నారు. కారేపల్లిలోని మాధారం రైల్వేలైన్ క్రాసింగ్‌లో ఉన్న ఇట్టి భూమిని కారేపల్లికి చెందిన కొంత మంది వ్యక్తులు ఆక్రమించి, అక్రమంగా పట్టా చేసుకున్నారని వాపోయారు. ఇటీవల తమ వ్యవసాయ భూమిలో ట్రాక్టర్లతో దుక్కి చేయిస్తుండగా.. తమను అడ్డుకొని దౌర్జన్యం చేసి, అధికార బలంతో తమపైనే కేసులు పెట్టించారని, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



మధిర : అన్నదానాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ వాసు

మధిర/చింతకాని/ఎర్రుపాలెం/బోనకల్: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క – నందిని కుమారుడు సూర్య విక్రమాదిత్య పుట్టిన రోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమంలో గురువారం అన్నదానం ఏర్పాటుచేశారు. తొలుత కౌన్సిలర్ మల్లాది వాసు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. అలాగే, సూర్య విక్రమాదిత్య పుట్టిన రోజు సందర్భంగా చింతకానిలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం ఏర్పాటుచేశారు. మండల వైద్యాధికారి ఆల్తాఫ్, ఎస్సై నాగుల్‌మీరా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లుతో పాటు కె.పూర్ణయ్య, తోటకూరి ప్రగతి, మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎర్రుపాలెంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యాన విక్రమాదిత్య పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాగా, బోనకల్‌లో దివ్యాంగులకు ఆశ్రయించిన కల్పిస్తున్న శాంతి నిలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, తదితరుల ఆధ్వర్యాన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, షేక్ జానీబాషా తదితరులు పాల్గొన్నాన్నారు.

వైద్య సేవలు అందించాలి



అవగాహన కల్పిస్తున్న లంకాసాగర్ పీహెచ్‌సీ సిబ్బంది

పెనుబల్లి: రక్త హీనత ఉన్న అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య సేవలు అందించాలని సీడీపీఓ మెరున్నీషాబేగం అన్నారు. గురువారం మండలంలోని అగ్రహారంలో లంకాసాగర్ పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడితులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో బరువు తక్కువగా ఉండి రక్తహీనతతో బాధపడుతున్న, శారీరక ఎదుగుదల నిలిచిపోయిన చిన్నారులను గుర్తించి వారికి ఆరోగ్యశాఖ సిబ్బంది తోడ్పాటు అందించాలన్నారు. హెచ్ఈఓ శ్రీనివాస్, సీహెచ్ఎస్ సుగుణాదేవి, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, బసీరుద్దీన్, పొట్టెమ్మ, కరీముల్లా, రవి పాల్గొన్నారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడు మృతి

కారేపల్లి: మండలంలోని రేగులగూడెంకి చెందిన గ్రామ పంచాయతీ వర్కర్ శ్రీను గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఖమ్మంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్‌ల బృందం శ్రీను మృతదేహాన్ని సందర్శించి సీఐటీయూ జెండా కప్పి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, నరేందర్, కొమరయ్య, హిట్లర్, మోతి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి యూనిట్ ప్రారంభం

ముదిగొండ: ముదిగొండలో స్త్రీ శక్తి యూనిట్‌ను గురువారం ఏపీఎం కల్పన ప్రారంభించారు. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ డిజైన్ షాపును శ్రీశక్తి నిదుల ద్వారా మహిళలకు అందజేశారు. ప్రతి ఒక్క మహిళ స్త్రీ శక్తి నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీసీ అనురాధ, గ్రామదీపికలు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో లక్కిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన నయారా పెట్రోల్ బంక్‌ను గురువారం స్థానిక ఎస్సై వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ ప్రతాపరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యురాలు శశిపూర్ణ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో గురువారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని బాలికలకు డాక్టర్ శశిపూర్ణ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, హెచ్ఈఓ సదాశివరావు, ఏఎన్ఎం స్నేహ, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వందపడకల ఆస్పత్రిని ప్రారంభించాలి



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో నిర్మాణం చేపట్టిన వంద పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని ఖమ్మం బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రి ఎదుట రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందని.. అందుకే నిర్మాణం పూర్తి అయినా ఇంకా ప్రారంభించలేదన్నారు. మంత్రులు కలగజేసుకుని ఆస్పత్రికి నిధులు మంజూరు చేయడంతో పాటు.. వైద్యులను నియమించాలని.. లేకపోతే ఆందోళన చేస్తామన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వారిని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, అధికార ప్రతినిధి మధుసూదన్‌రావు, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కిరణ్, ప్రసాద్, రాంబాబు, రాహీంతుల్లా, శ్రీనివాసరావు, నాగస్వామి, నగరేష్, సత్యనారాయణరెడ్డి, సుబ్రమణ్యం, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.